దివ్యాంగులకు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సు

అంబర్‌పేట, డిసెంబర్ 27 : స్కిల్ ఇండియా ప్రోగ్రాం కింద రంజిత్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు(పీడబ్ల్యూడీ ప్రత్యేక యువత)కు జాబ్‌ప్లేస్‌మెంట్‌తో కూడిన ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సును అందిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ రంజిత్‌కౌర్ తెలిపారు. రిటెయిల్(కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్), ఐటీ-ఐటీఈఎస్, బీపీఓ-వాయిస్ అండ్ నాన్ వాయిస్ డొమెన్ కోర్సులు, నాన్ డొమెన్, ఎం.ఎస్.ఆఫీస్, టైపింగ్ అండ్ సాఫ్ట్ స్కిల్స్‌లో రెండు నెలల కాలవ్యవధితో కూడిన శిక్షణ ఉంటుందన్నారు. ఇంటర్ ఉత్తీర్ణులై, 18 నుండి 35 సంవత్సరాలలోపు వయస్సు గలవారు అర్హులని చెప్పారు. ఫొటో, ఆధార్‌కార్డు, ఇంటర్ మెమో, వైకల్యం ధ్రువీకరణ పత్రం(కనీసం 40 శాతం వైకల్యం ఉండాలి) అందజేయాలని పేర్కొన్నారు. జనవరి 3వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని వెల్లడించారు. వివరాలకు శివంరోడ్డులోని ఎల్.జె.మార్కెట్ కాంప్లెక్స్ కార్యాలయంలో గానీ 924 6376667, 91000 06993, 8639388102లలో సంప్రదించాలి.

రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా అంబటి సంతోష్

సంతోష్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న అధ్యక్షుడు మురళితో పాటు ఎమ్మెల్సీ రమణ తదితరులు

కార్వాన్, డిసెంబర్ 27 : తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశం నారాయణగుడాలోని పద్మశాలి భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి పదువులు ఇచ్చి నియామక పత్రాలు అందజేశారు. కార్వాన్ నియోజకవర్గానికి చెందిన అంబటి సంతోష్ తెలంగాణ పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులుగా అంబటి సంతోష్, మామిడాల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా వర్కల శ్రీనివాస్, రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శులుగా ఏ. నిఖిల్, బి. వినోద్, వినీత్ తదితరులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం తమ శాయశక్తులా కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మురళి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు దుప్పట్లు పంపిణీ

నాంపల్లి రెడ్‌హిల్స్ డివిజన్‌లో ఉన్న ఎంఎన్‌జె క్యాన్సర్ హాస్పిటల్‌లో రోగులకు నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, ఎంఐఎం నాయకులు ముక్రం అలీ సిద్ధికీలు దుప్పట్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోగులతో ముచ్చటించారు. మెరుగైన వైద్యం అందించడానికి డాక్టర్లు కృషి చేయాలని సూచించారు.

– మెహిదీపట్నం, డిసెంబర్ 27

వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తం

- రహదారులపై వెలుగని వీధి దీపాలు
- చీకట్లతో పెరిగిన దొంగల బెడద
- అవస్థలు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని జీహెచ్‌ఎంసీ అధికారులు

మెహిదీపట్నం, డిసెంబర్ 27 : ప్రజలు రాత్రిళ్లు వీధులో తిరగాలంటేనే భయపడుతున్నారు. నగరంలో ఉన్నామా? లేక అడవుల్లో ఉన్నామా ? అన్నట్లు పరిస్థితి తయారయ్యిందని కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్, గోల్కొండ, టోలిచౌకి, నానల్‌నగర్ డివిజన్‌ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ వీధి దీపాల విభాగం పని తీరు అధ్వానంగా తయారయ్యిందని, మూడు నెలల నుంచి వీధి దీపాలు వెలగడం లేదని అంటున్నారు. దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించడం లేదని ప్రజలే కాక కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాలు వెలగక పోవడంతో బస్తీలలో ఇటీవల దొంగతనాలు పెరిగిపోయాయని, తరచూ గొడవలు కూడా జరుగుతున్నాయని ఆయా డివిజన్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల నుంచి వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని అంటున్నారు. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఈ విషయంలో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

టోలిచౌకిలో వెలుగని వీధి దీపాలు

వీధి దీపాలు వెలుగక ఇబ్బందులు

వీధి దీపాలు వెలుగక రాత్రిళ్లు బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నాం. ఏ రోడ్లలో ఎక్కడ చూసినా చీకటిగా ఉంటుంది. నానల్‌నగర్ హకీంపేట్‌లో ఇటీవల దొంగతనాలు పెరిగిపోయాయి. వీధి పాల ఏర్పాటుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రజల కోసం ప్రభుత్వ అధికారులు పనిచేయాలి. కానీ మూడు నెలల నుంచి ఫిర్యాదులు చేస్తున్నా అధికారులు స్పందించక పోవడం బాధాకరం. ఇప్పటికైనా స్పందించి వీధి దీపాలకు మరమ్మతులు చేయించాలి.

– మాజీద్

సోమవారం సంత ఆర్టీసీ క్వార్టర్స్‌కు తరలింపు

మట్లాడుతున్న కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్, పాల్గొన్న ట్రాఫిక్ సీఐ, డీఎంసీ దివాకర్, హేమలత తదితరులు

కాచిగూడ, డిసెంబర్ 27: గత పదేండ్లుగా చెప్పల్‌బజార్‌లో నిర్వహిస్తున్న సోమవారం సంత ను ఎట్టకేలకు ఆర్టీసీ క్వార్టర్స్‌కు తరలించారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ కె.చంద్రకుమార్, కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్, జీహెచ్‌ఎంసీ డీఎంసీ మారుతీ దివాకర్, ఏఎంఓహెచ్ హేమలత శుక్రవారం స్థానికులు, సోమవారం సంత నిర్వాహకులతో కాచిగూడ మున్నూరుకాపు సంఘంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాచిగూడ ఇన్‌స్పెక్టర్ కె.చంద్రకుమార్ మాట్లాడుతూ.. స్థానికులకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్న ప్రతి సోమవారం సంత చెప్పల్‌బజార్‌లో కొన్నేండ్లుగా నిర్వహిస్తున్న ప్పటికీ స్థానికుల ఫిర్యాదు మేరకు ఆర్టీసీ క్వార్టర్స్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. చెప్పల్‌బజార్‌లో ప్రతి సోమవారం కూరగాయల యాజమానులు అస్తవ్యాస్తంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, అనేక మార్లు స్థానికులు ఫిర్యాదు చేసినా మార్కెట్ నిర్వాహకుల్లో మార్పు రాలేదు. ఈ మేరకు ఈ నెల 11వ తేదీన ఈస్ట్‌జోన్, సెంట్రల్ జోన్ ట్రాఫిక్ డీసీపీ అశోక్‌కుమార్, ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్, వివిధ డిపార్ట్‌మెంట్‌ల అధికారులు చెప్పల్‌బజార్‌లోని సోమవారం సంత ప్రాంతాన్ని పరిశీలించారు. స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ యాజమానులు వ్యాపారాలు చేసుకోవాలని, లేనియేడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా వారిలో మార్పు రాలేదు. అందుకు స్థానికుల ఫిర్యాదు మేరకు చిరు వ్యాపారస్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆర్టీసీ క్వార్టర్స్‌కు తరలించినట్లు కాచిగూడ సీఐ చంద్రకుమార్ తెలిపారు. వినోద్‌కుమార్ యాదవ్, తోట జగన్నాథం, స్థానికులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

బీసీ కులాల రిజర్వేషన్లపై శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిర్వహించిన సమావేశంలో కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నా యకులు కోడూరి శ్రీధర్ సాగ ర్, విజయేందర్ సాగర్ పాల్గొన్నారు. జనవరి 3 వ తేదీన నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బీసీ కులాల నాయకులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత సూచించారని శ్రీధర్ సాగర్ తెలిపారు. జనవరి 3 వ తేదీ కార్వాన్ నియోజకవర్గం నుంచి బారీగా తరలి వెళ్లడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

– మెహిదీపట్నం డిసెంబర్ 27

విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను రూ.20 వేలకు పెంచాలి

మాట్లాడుతున్న బీసీ జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

కాచిగూడ, డిసెంబర్ 27: మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను రూ.20 వేల కు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణతో కలిసి గుజ్జ సత్యం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల రూ.4,500 కోట్ల ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, స్కాలర్‌షిఫ్‌లను రూ.20 వేలకు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. రాష్ట్రంలో 16 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థులకు కొన్నేండ్లుగా ఫీజులు చెల్లించడంలేదని అన్నారు. రాష్ట్రంలో 16 లక్ష ల మంది ఫీజులు కట్టలేక, విద్యకు దూరమవుతున్నారని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే జనవరి 3న చలో కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

బాపూఘాట్‌లో గాంధీ విగ్రహానికి సర్పంచుల వినతిపత్రం

గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న తెలంగాణ సర్పంచుల సంఘం కమిటీ నాయకులు

మెహిదీపట్నం, డిసెంబర్ 27 : తెలంగాణ అంతటా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్‌లో ఉన్న బాపూఘాట్‌లో గాంధీ విగ్రహానికి తెలంగాణ సర్పంచు సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో అబివృద్ధి పనులు చేసిన పెండింగ్ బిల్లులను ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిల్లులను ఇప్పిస్తామని చెప్పి, సంవత్సరం గడిచినా ఆ మాటే మ ఆట్లాడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని అన్నారు. ఉపాధ్యక్షుడు గుండి మధుసూదన్‌రెడ్డి, మాట్ల మధు, ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, కోశాధికారి పూడూరి నవీన్ గౌడ్, సహాయ కార్యదర్శులు నెమలి సుభాష్‌గౌడ్, మెడబోయిన గణేష్ ముదిరాజ్, కార్యదర్శులు కేశ బోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లండి

వేం నరేందర్‌రెడ్డిని సత్కరిస్తున్న ముగుళ్ల రాజిరెడ్డి

రవీంద్రభారతి, డిసెంబర్ 27 : ధీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జలమండలి ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జల మండలి కంగర్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. బషీర్‌బాగ్‌లో రాజిరెడ్డి మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల నుండి జలమండలి కార్మిక ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. వేతనాల పెంపుదల, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీకరణ, ఉద్యోగుల ప్రమోషన్లు వంటి సమస్యలను వేం నరేందర్‌రెడ్డి తెలిపారు. తక్షణమే జలమండలి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఐఎన్‌టీయూసీ నేతలు, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, చక్రధర్‌రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చారు

సమగ్రశిక్షా ఉద్యోగుల దీక్షకు మద్దతు తెలుపుతున్న రాంబాబుయాదవ్

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 27 : సమగ్ర శిక్షా ఉద్యోగులు గత 18రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరహార దీక్షా పోరాటాలను ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయమని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు జి. రాంబాబుయాదవ్ అన్నారు. సమగ్రశిక్షా ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపిన రాంబాబు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. అధికారంలోకి రావడానికి ఉద్యోగులకు అడ్డగోలు హామీలు ఇచ్చిన రేవంత్‌రెడ్డి గెలిచిన అనంతరం మొఖం చాటేయడం సిగ్గుచేటన్నారు.

నామినేటెడ్ పదవుల్లో మేరు కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి



నామినేటెడ్ పదవుల్లో మేరు కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర మేరు యువజన సంఘం నాయకులు పొల్కం శ్రీనివాస్, ఆది మూలం శంకర్, వెన్ను శివకుమార్ డిమాండ్ చేశారు. పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి మేరు కులస్తులు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ పటిష్టతకు పాటు పడుతూ వస్తున్నారన్నారు. కానీ పదవులు మాత్రం లభించ లేదని వాపోయారు. పొల్కం శ్రీనివాస్‌కు మేరు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని మేరు సంఘం నాయకులు కోరారు.

– అబిడ్స్, డిసెంబర్ 27

మసీదు నిర్మాణ పనులు ప్రారంభం

మసీదు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్

కార్వాన్, డిసెంబర్ 27 : కార్వాన్ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తున్నట్లు కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. కార్వాన్ నియోజకవర్గంలోని జియాగుడా, కార్వాన్, గుడిమల్కాపూర్ డివిజన్లలో ఆయన శుక్రవారం పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్వాన్‌లోని ప్రజలకు ఇబ్బందులు ఎదురు కాకుండా వారికి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన మంచినీరు. సక్రమమైన డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, వీడీసీసీ రోడ్లు తదితర సౌఖర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఎంఐఎం నాయకులు ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్‌ను ఘనంగా సన్మానించారు.

పీవీ నరసింహారావు పురస్కార ప్రదానోత్సవం వాయిదా

రవీంద్రభారతి, డిసెంబర్ 27: పీవీ నరసింహారావు స్మారక పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు పీవీ మెమోరియల్ ట్రస్ట్ జనరల్ సెక్రటరి మాదంశెట్టి అనిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆకస్మిక మృతితో శనివారం రవీంద్రభారతిలో జరగనున్న పీవీ నరసింహారావు స్మారక పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.

కమ్మవారి సంక్రాంతి సంబురాలు

అమీర్‌పేట్, డిసెంబర్ 27: కమ్మవారి సంక్రాంతి సంబురాలు ఈనెల 29వ తేదీ ఆదివారం సనత్‌నగర్ మోడల్‌కాలనీ కమ్యూనిటీ హాలులో (మెట్రో పిల్లర్ 990) జరుగనున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలను వేడుకల నిర్వాహకులు కొత్తపల్లి మధుసూదన్‌రావు, దండా బుచ్చిబాబు, మైనేని ప్రసాద్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సంప్రదాయబద్ధంగా జరిగే సంక్రాంతి పండుగ విశిష్టతను భావితరాలను సవివరంగా తెలియజెప్పాలనే ఉద్దేశంతో వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే వేడుకల్లో గంగిరెద్దుల విన్యాసాలు, అచ్చ తెలుగు ఆట పాటలు, రంగురంగుల రంగవల్లులు, అతిథుల ప్రసంగాలు, ముచ్చటైన వినోద కార్యక్రమాలతో పాటు కమ్మని తెలుగింటి భోజనాలు ఉంటాయని తెలిపారు. ముఖ్యఅతిథిగా గూడూరు సత్యనరారాయణ, అతిథులుగా బోళ్ల రామకృష్ణ, శ్రీనివాస్ మూర్తి, టీటీడీ పాలక మండలి సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి తదితరులు హాజరవుతారని తెలిపారు.

బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

- బీసీ బిల్లుపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి పెంచాలి
- ప్రభుత్వాలు మారుతున్నా పరిష్కారం కాని బీసీల సమస్యలు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్. కృష్ణయ్య

అభివాదం చేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య, ఏపీపీ బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు ఎలగాల నూకలమ్మ

రవీంద్రభారతి, డిసెంబర్ 27 : పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రంపై ఒత్తిడి పెంచి బీసీ బిల్లును పార్లమెంట్‌లో పెట్టేవిధంగా కృషిచేయాలని , 30 ఏండ్లుగా బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల పోరాటం చేస్తున్నా ఏ ప్రభుత్వాలు న్యాయం చేయడం లేదని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. బీసీ డిమాండ్లపై హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నాయకులతో ఆర్. కృష్ణయ్య సమావేశాన్ని నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఇన్‌చార్జి ఎలగాల నూకలమ్మయాదవ్ సభా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్‌డీఏ భాగస్వామి అయినందున బీసీ బిల్లు పార్లమెంట్‌లో పెట్టే విధంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని ఆయన చెప్పారు. రాజకీయ రిజర్వేషన్ల కోసం 30 ఏండ్లుగా పోరాడుతున్న బీసీల చిరకాల ఆకాంక్షను నెరవేర్చి బీసీల పక్షాన నిలబడాలని ఆయన పేర్కొన్నారు. బీసీ బిల్లు కోసం పార్లమెంట్ వద్ద 102 సార్లు, 66సార్లు ప్రధాన మంత్రులను కలిసి చర్చలు జరిపినట్లు వివరించారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ బీసీల సమస్యలకు పరిష్కారం చూపడంలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం మహిళా ఇన్‌చార్జి అధ్యక్షురాలు ఎలగాల నూకలమ్మయాదవ్ మాట్లాడుతూ.. బీసీ డిమాండ్ల కోసం జనవరి చివరి మాసంలో ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన అమరావతి వేదికగా బీసీ మహాసభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభకు సీఎం చంద్రబాబునాయుడు, లోకేష్, టీడీపీ బీసీ మంత్రులు హాజరుకానున్నట్లు నూకలమ్మ తెలిపారు. ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకటకోటేశ్వరరావును నియమించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు యాదవ్, బీసీ సంక్షేమ జంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, వరప్రసాద్, ఆదిశేషు, మల్లేశ్, లక్ష్మణ్, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

జేబీ రాజుకు జనబాంధవ పురస్కారం ప్రదానం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ శ్రుతిలయ ఫౌండేషన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీస్ ఆర్గనైజేషన్ అభినందనలతో అంబేద్కర్ వాది డా. జేబీ రాజు అమృతోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జే గీతారెడ్డి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పలువురు దళిత నేతలు విచ్చేసి డా.జేబీ రాజుకు జనబాంధవ పురస్కారం అందజేసి జేబీ రాజు దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా గీతారెడ్డి మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతి కోసం జేబీ రాజు చేస్తున్న పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సభకు ముందు శ్రుతిలయ ఆర్ట్స్ ప్రధాన కార్యదర్శి నవరస గాయని ఆమని బృందంచే సినీసుస్వరాల కార్యక్రమాన్ని నిర్వహించి వీక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

– రవీంద్రభారతి, డిసెంబర్ 27

వ్యక్తి మృతి

కాచిగూడ, డిసెంబర్ 27: రైల్వేస్టేషన్‌లో వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(55)జూకల్ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం చివర్లో అనారోగ్యంగా ఉంటూ గురువారం రాత్రి మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై నషం రంగు చొక్క, నలుపు రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.4 ఉన్నట్లు పేర్కొన్నారు. కేసును రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that our Clients namely Dr Malathi Sathyamoorthy and Dr Malini Seshadri, both daughters and only heirs of Late Sri Kandadai Seshadri and Late Smt. Jayammal Seshadri, have misplaced/lost Original Sale Deed bearing No. 1716/1962 dated 29.06.1962, registered at Office of the District Registrar of Hyderabad, for land including House bearing No. 2-2-647/121, Plot No. 9, Central Excise Colony, Bagh Amberpet, Hyderabad 500013 ("Schedule Property"), that they have inherited from their mother Late Smt. Jayammal Seshadri by virtue of Will dated 01.04.1997. Our Clients are intending to sell the Schedule Property. Any persons having the misplaced/lost document in their possession or claiming any right, interest, claim, demand or benefit whatsoever in respect of the schedule property by way of sale, exchange mortgage, gift, trust, development rights, inheritance, bequest, possession, lease, license, tenancy, lien, charges, easement or under any power of attorney whatsoever or otherwise whosoever is hereby required to return the document and return/notify the same in writing with documentary proof thereof to the undersigned at the address as mentioned below within (7) days from the date hereof, failing which it shall be construed that either there is no claim, demand, right, or interests whatsoever in or over the schedule property adverse to the aforesaid owners or the same has been waived for all intents and purposes and the sale shall be completed.

SCHEDULE OF PROPERTY

All that property bearing Municipal No. 2-2-647/121, Plot No. 9, Central Excise Colony, Bagh Amberpet, Hyderabad 500013 admeasuring 361 square yards, at Survey No. 25/3, 24, 26/2, 26/1, bounded by:- North: Plot No. 8, South: Plot No. 10, East: Plot No. 11, West: 30' Road.

Sd/- NIHAL KOVVALI,
CH. JAGANNATHA CHARY,
Advocates
Flat No. 2, Deepthi Apartments, 9-1-7/83/84, Sardar Patel Road, Secunderabad 500003.
Cell: 8008867779

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి

అబిడ్స్ : మాజీ ప్రధాని డాక్టర్ మన్‌మోహన్ సింగ్ మృతి చెందడంతో స్టాన్లీ మహిళా కళాశాలలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ కె. క్రిష్ణారావు, డీన్ డాక్టర్ వినయ్ కుమార్, డైరెక్టర్లు రాకేష్‌రెడ్డి తదితరులు.

అబిడ్స్ : మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు నివాళ్లు అర్పించారు. నాయకులు కె వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి క్రిమినల్ కోర్టులు : నాంపల్లి కోర్టులోని బార్ అసోసియేషన్ హాలులో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి నివాళులర్పించారు. హైదరాబాద్ జిల్లా లీగల్‌సెల్ చైర్మెన్ కిషన్‌రాజ్ చౌహాన్, అధ్యక్షులు రాజ్యవర్ధన్‌రెడ్డి, తిరుపతివర్మ పాల్గొన్నారు.

కాచిగూడ : మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు నివాళులర్పించారు.

మెహిదీపట్నం : మన్మోహన్ సింగ్‌కు కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఎ. బ్లాక్ అధ్యక్షుడు కూరాకుల కృష్ణ పాల్గొన్నారు.

'పదమూ పద్యము' పుస్తకావిష్కరణ

పదమూ పద్యము పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక